# ప్రాణం తీసిన సరదా

-పి.లక్ష్మి

కాలేజి ఆవరణంతా కోలాహలంగా ఉంది!... ఆ రోజు మార్కు మెమో ఇస్తున్నారని విద్యార్థులంతా కాలేజీలో గుమికూడారు!... ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు రాసిన రవి తనూ మార్కుల లిస్టు తీసుకోవడానికి కాలేజీకి వచ్చాడు!... రావడం అయితే వచ్చాడు కానీ మార్కులు ఎలా వచ్చాయోనని ఆందోళనగా ఉన్నాడు రవి! ఈ మార్కుల మీదే తన చిరకాల వాంఛ నెరవేరే విషయం ఆధారపడి ఉంది! మంచి మార్కులు రాకపోతే తన కల కల్ల కావడం ఖాయం!

ఏమవుతుందో ఏమో?.. బాగా రాశాననే నమ్మకం అయితే ఉంది మరి మార్కులు ఎలా వస్తాయో? మనసులో ఆందోళనగా ఉంది రవికి. తన ముందు ఒక్కొక్కరుగా లోపలికి వెళ్లి మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులను చూస్తూ తన వంతు వచ్చే వరకు ముళ్ల మీద ఉన్నట్టుగా ఉన్న రవి టెన్షన్ తగ్గించుకునేందుకు ఆఫీసు ముందు కారిడార్లో అటూ ఇటూ తిరగడం మొదలుపెట్టాడు..

కొంతసేపటికి 'రవీంద్రా!' అన్న తన పేరు వినబడడంతో లోపలకి వెళ్లి రిజిష్టరులో సంతకం పెట్టి మెమో తీసుకుని బయటకి వచ్చాడు రవి!

చేతులు వణుకుతున్నాయి. తను అనుకున్నట్లుగా మార్కులు వస్తాయో రావో? అనే సందేహం మనసులో మెదులుతోంది. చేతిలో కాగితం చూడమని ప్రేరేపిస్తూ ఉంటే మనసు లోపలి భయం వద్దని వారిస్తోంది!

విప్పీ - మూసి, విప్పీ - మూసి ఇక ఏమవుతే అది అవుతుందని - కాయో పండో ఇక్కడే తేలిపోతుందని గుండె దిటవు చేసుకుని తెరిచి చూశాడు.

అంతే! ఒక్కసారిగా భూమండలం అంతా గిర్రున తిరుగుతున్నట్టూ చిత్రవిచిత్ర వర్ణాల్లో రకరకాల దృశ్యాలు కళ్లముందు విన్యాసాలు చేస్తున్నట్టు అన్పించింది!

కళ్ల ముందు కనిపిస్తున్న సంఖ్యలు విభ్రాంతిని కలిగిస్తున్నాయి!.. 580. ఈ మార్కులు తనకేనా వచ్చింది!... నమ్మశక్యం కావడం లేదు రవికి!... తనని తను ఒక్కసారి గిల్లి చూసుకున్నాడు!.. అబ్బ!.. నొప్పితో ప్రాణం విలవిల్లాడింది. అంటే తను కలలు కనడం లేదన్న మాట!.. ఈ మార్కులు తనకే వచ్చాయన్నమాట!

"యాహూ!" అని వెర్రిగా కేకలేస్తూ ఎగిరి గంతెయ్యాలనిపించింది.

కానీ తను ఉన్నది కాలేజీలో అని గుర్తు రావడంతో తన ఆనందాన్ని తనలోనే అణుచుకున్నాడు.

త్వరగా ఈ వార్త ఎవరో ఒకరి చెవిని వేస్తే కానీ భరించలేననుకున్న రవి. అటుగా పోతున్న ఆటోని కేకేసి అందులో కూచుని ఇంటికి బయల్దేరాడు. ఇక రేపట్నుంచీ ఈ ఆటోలు - బస్సులు అన్నీ బంద్!. తన సొంత ద్విచక్రవాహనం మీద కాలేజీకి సాగిపోతాడు తను. అనుకుంటేనే ఆ ఊహే మనసును ఆనందతరం చేసింది.

★★★

గుమ్మంలో కాలు పెడ్తూనే "అమ్మా!" అంటూ ఓ గావుకేక వేశాడు రవి.

పొద్దున్నే మార్కులు తెచ్చుకుంటానని బయల్దేరినవాడు ఇంతలోకి ఏమయిందని అలా గావుకేకలు వేస్తున్నాడో అర్థంకాక కంగారుగా పరిగెత్తుకొచ్చింది గాయత్రి!...

తల్లిని చూస్తూనే సంతోషంతో పొంగిపోతున్న రవి ఆనందం పట్టలేక తల్లిని ఎత్తుకుని గిరగిరా తిప్పాడు.

కొడుకు వాటం చూస్తూనే సంగతి పసిగట్టిన గాయత్రి విషయం తెలియనట్టు "ఏమయిందిరా? ఎందుకంత సంతోషం?" అని అడిగింది.

"ఎందుకో చెప్పుకో?" ఊరిస్తున్నట్టు అన్నాడు రవి.

"మార్కులు బాగా వచ్చాయా?"

సమాధానంగా తల్లి కళ్ల ముందు మార్కుల మెమో ఉంచాడు రవి. మార్కులు చూస్తూనే నోట మాట రానట్టుగా అయిపోయింది గాయత్రి.

"సంతోషం నాన్నా?" అంటూ నుదుటి మీద ముద్దు పెట్టుకుంది.

అల్లరి చిల్లరగా తిరుగుతూ చదువు విషయంలో అశ్రద్ధ చేస్తున్న రవి ప్రవర్తనతో గత కొన్నేళ్లుగా వ్యధ చెందుతున్న గాయత్రికి కొడుకు మార్కులు ఊరట కలిగించాయి!

వాళ్ల నాన్న వేసిన మంత్రం బాగానే పనిచేసిందన్న మాట అనుకుంది గాయత్రి.

ఇంటర్‌లో మంచి మార్కులు... అదీ 550 పైన తెచ్చుకుంటే బండి కొనిస్తానని ప్రామిస్ చేశాడు కరుణాకర్!

అది మంత్రంలా పనిచేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు రవి!..


ఏవో ఆలోచనలలో తేలిపోతున్న గాయత్రిని "అమ్మా! మార్కులు చూశావుగా" అన్న రవి పిలుపు ఈ లోకంలోకి తెచ్చింది!..

"ఊ!" అంటూ తల ఊపింది గాయత్రి.

"అన్నమాట ప్రకారం నా పని నేను చేశాను. ఇక మీ పనే మిగిలింది. గుర్తుందిగా. నాన్నతో చెప్పి బండిని కొనిపించాలి. తెల్సిందా!" హెచ్చరిస్తున్నట్టుగా అన్నాడు రవి.

"అలాగేలేరా! మీ నాన్న రాగానే చెప్పి కొనిపిస్తాలే!" కొడుకుని గారంగా చూస్తూ అంది గాయత్రి.

"థాంక్యూ మమ్మీ! థాంక్యూ వెరీమచ్!"



కాలనీలో ఫ్రెండ్స్‌కి ఈ విషయం చెప్పేందుకు బయటకి పరుగులు తీశాడు రవి!

కొడుకు ముఖంలో కనిపిస్తున్న ఆనందం చూసి ఎంతో సంతోషించింది గాయత్రి. పాపం... నిద్రాహారాలు మాని చదువు తప్ప మరో లోకం లేదన్నట్లుగా చదివాడు. అందుకు తగ్గ ఫలం అందుకున్నాడు.

భర్త ఎప్పుడు ఇంటికి వస్తారా, ఎప్పుడు ఈ శుభవార్తను ఆయనకు చెబుదామా అని గాయత్రి మనస్సు ఉవ్విళ్లూరుతోంది.

★★★

కొడుకు ప్రయోజకత్వాన్ని భార్య ద్వారా తెలుసుకున్న కరుణాకర్ మనసు పట్టరాని ఆనందంతో పొంగిపోయింది.

ఒక్కగానొక్క కొడుకు పాడైపోతాడేమోనన్న బెంగతో కుమిలిపోతున్న కరుణాకర్‌కి కొడుకు ప్రయోజకత్వం చూసేక ఆ దిగులు తీరిపోయింది..

ఒకసారి గాడిలో పడిన కొడుకు ఇక ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటాడే తప్ప కిందకి పడడనే ఓ నమ్మకం ఏర్పడింది!..

ఇంతటి ఆనందాన్ని కలిగించిన ఈ సందర్భాన్ని జీవితాంతం మరువలేని మధురానుభూతిగా మిగుల్చుకోవాలనే తపనతో కుటుంబ సభ్యులందరితో కల్సి ఓ చక్కటి ప్రోగ్రామ్‌ని చార్టవుట్ చేశాడు కరుణాకర్.

★★★

మార్కులు తెలిసి వారం రోజులయినా తండ్రి ఉలుకూ పలుకూ లేనట్టు ఊరుకోవడం ఆదుర్దా కలిగించింది రవికి!

నాన్న వాహనం కొంటానన్న సంగతి మరిచిపోయాడా? లేక అలా అంటే బాగా చదువుతాడని ఆశపెట్టాడా? ఆలోచనలో పడ్డాడు రవి!

తండ్రి ఆ మాట చెప్పిన దగ్గర్నించీ కష్టపడి చదివాడు. మంచి మార్కులతో పాసయ్యాడు. అది కూడా తను జీవితంలో తను ఊహించని మార్కులు సాధించాడు!



తను సాధించిన దానికి పురస్కారంగా బండిని ఆశించాడు. తండ్రి ధోరణి చూస్తే తన ఆశ అడియాశ అయ్యేలా ఉందనిపించింది. ఇంక ఉండబట్టలేక తల్లి ముందు ఆవేదన వెళ్ళగక్కాడు రవి..

కొడుకు మనసులోని ఆవేదనని అర్థంచేసుకున్న గాయత్రి భర్తతో ఆ విషయం ప్రస్తావిస్తానని భరోసా ఇచ్చి భర్త దగ్గరకి వెళ్లింది.

***

"రవీ!.. రవీ!..'' అంటూ కేకేశాడు కరుణాకర్.

"ఏమిటి నాన్నా? ఎందుకు పిలిచారు?'' అంటూ వచ్చాడు రవి.

"సాయంత్రం నేను ఆఫీసు నుంచి తొందరగా వస్తాను. రెడీగా ఉండు. నీకిష్టమైన వెహికిల్ తెచ్చుకుందాం'' అన్నాడు కరుణాకర్.

అక్కడే ఉన్న తల్లి వైపు కృతజ్ఞతగా చూస్తూ "అలాగే నాన్నా!'' అన్నాడు రవి సంతోషంగా.

"నువ్వనుకుంటున్నట్లుగా నేను నీ బండి విషయం మర్చిపోలేదు నాన్నా! నీ మార్కులు వచ్చిన దగ్గర్నించీ నాకు తెలిసిన డీలర్స్ అందరినీ కాంటాక్ట్ చేస్తున్నాను.. ఈ రోజు కొత్త పీసెస్ వస్తాయని చెప్పారు! సాయంత్రం వెళ్లి నీకు నచ్చిన బండి తెచ్చుకుందాం సరేనా!'' అన్నాడు కరుణాకర్.

"సరే నాన్నా!'' అని బుద్ధిగా తల ఊపి లోపలికి వెళ్లిపోయాడు సంతోషంగా రవి.

రవి వెళ్లిన దిక్కే చూస్తూ భార్యతో అన్నాడు కరుణాకర్.

"ఏమో గాయత్రీ! నాకు వాడికిప్పుడిప్పుడే బండి కొనాలని లేదు. వాడి వయసు ఏమాత్రమని! నిండా 17 ఏళ్లు లేవు. అప్పుడే వాడు బండి తీసుకొని రోడ్లమీదకి పోతే ఎంత ప్రమాదమో తెలుసా? సిటీలో రోడ్ల పరిస్థితి ఎలా వుందో నీకు తెలుసుకదా? నాకేం చేయాలో అర్థం కావడంలేదు. వీడేమో మనం చెప్పేది వినిపించుకోడు'' అన్నాడు.

"కానీ వాడికిప్పుడు బండి కొనివ్వకపోతే మనం ఉట్టుట్టి మాటలు చెప్తామనే నమ్మకం ఏర్పడుతుంది వాడిలో. ఇక ఆ నమ్మకం ఏర్పడిన తర్వాత మనం చెప్పే ఏ మాటని వాడు విశ్వసించడు. మీరే ఆలోచించండి'' అంది గాయత్రి.

"ఏమిటో నాకేం అర్థంకావటంలేదు. రోడ్ల పరిస్థితి చూస్తే అధ్వాన్నంగా ఉంది. ఎవరికీ ట్రాఫిక్ సెన్స్ లేదు. ఎంతో అనుభవం ఉన్న వాహన చోదకుడే వాహనం నడపలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వీడేమో బండి కొనమని గొడవ...'' విసుగ్గా అన్నాడు కరుణాకర్.

"వీడితో నేను మాట్లాడతానులెండి. ఓ ఏడాది పోయేవరకు బండిని మెయిన్ రోడ్ల మీద నడపవద్దని చెప్తాను'' అంది గాయత్రి.

"సరే... నువ్వే ఏదో చెయ్యి!'' అంటూ ఆఫీసుకి వెళ్లేందుకు లేచాడు కరుణాకర్.

***

తల్లి మాట మేరకు బండి కొనుక్కున్నా కాలేజీకి బస్సులోనే వెళ్లి వస్తున్నాడు రవి.

"బండి కొన్నా బస్సులోనే వస్తావేంట్రా? అసలు బండి కొన్నావా? లేదా?'' అంటూ ఆట పట్టించారు మిత్రులు.

తల్లికిచ్చిన మాట విషయం, లైసెన్సు లేని విషయం ఫ్రెండ్స్‌కి చెప్పాడు రవి.

అదో పెద్ద విషయమే కాదన్న మాధవ్ రవిని తనకు తెలుసున్న ఓ బ్రోకర్ దగ్గిరకి తీసుకెళ్లి పెద్దవాడిలా మీసాలు తగిలించి ఫోటో తీయించి లైసెన్సు వచ్చేలా చేశాడు.

రవికున్న మంచి మిత్రులలో మాధవ్ ఒకడు!తండ్రి పెద్ద బిజినెస్ మాగ్నెట్! తండ్రి ద్వారా ఏ పని ఎలా సాధించాలో మెలకువలు నేర్చుకున్న మాధవ్ రవికి లైసెన్స్ ఇప్పించాడు.


లైసెన్స్ రావడంతో రవి ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. అంతవరకూ ఏ మూలో లైసెన్స్ లేకుండా రోడ్డుమీదకొస్తే గొడవ అవుతుందేమోనని సందేహించిన రవి ఇప్పుడు లైసెన్స్ చేతికి చిక్కడంతో నిర్భయంగా వాహనాన్ని నడపటం మొదలుపెట్టాడు.

తల్లి మనసు నొప్పించకుండా బండిని ఓ ఫ్రెండ్ ఇంటిలో పెట్టి కాలేజీకి బస్సులో వెళుతున్నానని నమ్మించాడు!..

నిజమేనని నమ్మింది గాయత్రి!


***

రోజులాగే ఆ రోజు కాలేజీకి వచ్చిన రవీంద్రకు మిత్రులు ఖాళీగా మెట్ల



## అందచందాల అశిన్

అశిన్ గ్లామరస్ అశిన్ తన అందచందాలు ఆరేయడంలో పెద్దగా మొహమాటాలు లేవనీ అనిపించినా మరీ 'శృతిమించి' కనిపించలేదనే చెప్పాలి. కానీ హిందీ 'గజినీ'లో అశిన్ తీరు ఆ యూనిట్ వాళ్లనే ముక్కున వేలేసుకునేలా చేసిందిట. ఆమీర్ ఖాన్‌తో కలిసి ఆమె చేసిన ఓ పాటలో బోల్డంత సెక్సీగా నటించిపారేసింది అశిన్. సెన్సారు కత్తెరకు బలికాకుండా వస్తే ఈ పాట యువతరాన్ని కట్టిపడేస్తుందనే చెప్పాలి.



మీద కూచుని కనిపించారు!

"క్లాసుల్లేవా?" అని అడిగేడు రవి.

"క్లాసేమిటి అసలు కాలేజీనే లేదు ఇవాళ" అన్నారు మిత్రులు.

"అనుకోకుండా ఏదో ఎగ్జామినేషన్ సెంటర్‌లో ఏదో ప్రాబ్లెమ్ వచ్చి అక్కడ ఎగ్జామ్ కండక్ట్ చేయలేక ఇక్కడ పెట్టడంతో ఆ రోజు కాలేజీకి సెలవు డిక్లేర్ చేశారు" అన్నాడు మరో మిత్రుడు.

"అబ్బ! ఈ విషయం ముందే తెలిసుంటే రావడం మానేసే వాళ్లంగా!.. ఇంత దూరం వచ్చి మళ్లీ ఇంటికెళ్లాలంటే బోర్" అన్నాడు రవి విసుగ్గా."

"అయితే ఏదైనా సినిమాకు వెళదామా?" అన్నాడు రవి స్నేహితులలో ఒకడు.

"ఎప్పుడూ సినిమాలేనా? పొద్దున నుంచి రాత్రివరకూ టీవీలో వచ్చేవి సినిమాలేగా? అసలు సినిమాలంటేనే విసుగేస్తోంది. మరేదైనా మంచి ప్రోగ్రాం వేయండి" అన్నాడు రవి.

"అయితే ఓ పని చేద్దాం! అంతా మా ఫార్మ్‌హౌస్‌కి పోదాం! సాయంత్రం వరకూ అక్కడే గడిపి సాయంత్రం ఇంటికి పోదాం!" అన్నాడు మాధవ్! అందరూ ఆనందంతో ఎగిరి గంతేశారు!

ఫార్మ్‌హౌస్‌కి వెళ్లడం అంటే సామాన్యులకి అందుబాటులో ఉండని లగ్జరీ అది. అక్కడ దొరికే అనుభవాలు ఊహిస్తూ ఉంటే అందరూ వాహనాల మీద ప్రయాణం అయ్యారు.

స్నేహితులు అందరూ కలిపి తొమ్మిదిమంది. ఉన్న వాహనాలేమో మూడు... ఎలా అనుకున్న మిత్రబృందం వాహనానికి ముగ్గురేసి చొప్పున పోవాలని నిర్ణయించుకున్నారు.

బళ్లు కాలేజీ ఆవరణ దాటి రోడ్డుమీదకి వచ్చాయి. మాధవ్ వాళ్ల ఫార్మ్ హౌస్ బాంబే హైవే మీద ఉంది! ..

పాటలు...ఈలలతో ప్రయాణం ఫార్మ్‌హౌస్ దిక్కుగా సాగిపోవడం మొదలెట్టింది.

నగర సరిహద్దులు దాటి హైవే మీదకి రాగానే గమ్యానికి చేరువవుతున్నాం అనే ఆలోచన కలిగిన మిత్రబృందంలో ఉత్సాహం ఉరకలు వేయడం మొదలెట్టింది.

హైవే మీద వాహనాల రద్దీ తగ్గి ఒకటీ రెండూ సరుకులతో ఉన్న లారీలు ఎదురుపడుతున్నాయి.

ఉండీ ఉండీ ఒకటీ రెండూ లారీలు కనబడటంతో రోడ్డంతా ఖాళీగా విశాలంగా పరిచిన బాటలా కనిపించి ఉత్సాహపు వెల్లువలు తలమునకలు అవుతున్న మిత్ర బృందం సినిమా హీరోలని తలపించేలా విన్యాసాలు చేయడం ప్రారంభించారు.

ఒకరిని మించి ఒకరు ముందుగా ఫార్మ్‌హౌస్‌కి చేరాలనే ఆరాటం పెరిగి వాహనాలు స్పీడ్ అందుకున్నాయి.

125 సిసి వాహనాలు ఫుల్‌స్పీడ్‌తో రహదారి మీద తూనీగల్లా సాగిపోతున్నాయి.. ఆ స్పీడ్‌లో ఎదురుగా వచ్చే హెవీ వెహికల్స్‌ను నేరుగా తప్పించుకోవడం ఓ అద్భుతమైన థ్రిల్‌ను కలిగిస్తోంది.

నేరుగా తప్పించుకోవడం భయంతో పక్కకి తొలగిపోయినవాళ్లని గేలి చేయడం తప్పించుకున్న వాళ్లకి జేజేలు కొట్టడం ఉత్సాహంగా సాగిపోతోంది ప్రయాణం.

అందరితోపాటే తనూ సాగిపోతున్న రవి డ్రైవింగ్‌లో విశేష అనుభవం లేకపోవడంతో పెద్ద పెద్ద లారీలు ఎదురైనప్పుడు తడబడటం మొదలుపెట్టాడు. రవి తడబాటు చూసి గేలి చేయడం మొదలుపెట్టారు స్నేహితులు.

మిత్రబృందం హేళనతో పౌరుషం రేగిన రవి విజృంభించి బండి నడపడం మొదలుపెట్టాడు. ఇంతలో ఓ పెద్ద లారీ సరుకులతో నిండుగర్భిణీలా వస్తూ కనబడింది.

అంతే... తన ప్రతాపం చూపాలనుకున్నాడు రవి. బైక్‌ను స్పీడు నడపడం మొదలుపెట్టాడు. లారీ డ్రైవర్ పక్కకు తప్పుకోమని హారన్ మోగిస్తున్నా విన పడనట్టు తన గమ్యం మార్చుకోకుండా లారీకి ఎదురుగా పోవడం మొదలుపెట్టారు.

హార్న్ ఎంత మోగించినా పక్కకు తప్పుకోని రవిని చూసి ప్రమాదాన్ని తప్పించుకోవడానికి లారీ డ్రైవరు పక్కకి కోశాడు. అదే సమయంలో తన వీరోచిత ప్రతిభ చూపే ప్రయత్నంలో ఉన్న రవి లారీని నేరుగా తప్పించుకోవాలనే ప్రయత్నంలో తనూ పక్కకి కోశాడు!.


రెండూ ఒకే పక్కకు రావడంతో ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. పల్సర్ మీద ఉన్న రవి, అతని ఇద్దరు మిత్రులు ఎగిరి పడ్డారు.

సరదాగా మొదలైన ప్రయాణం విషాదంగా ముగిసి ముగ్గురి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

★

## వ్యాపార సూత్రం

ప్రపంచ ప్రసిద్ధుడైన పారిశ్రామిక వేత్త హెన్రీ ఫోర్డ్ సతీమణితో బాటుగా తన యాభయ్యవ వివాహ దినాన్ని స్వర్ణోత్సవంగా జరుపుకుంటూ ఉండగా 'ఏభై సంవత్సరాల వైవాహిక జీవితాన్నిలా విజయవంతంగా మీరు



గడపగలగడంలోగల రహస్యమేమిటో చెప్పండి" అని ఒక అతిథి అడిగాడు. అప్పుడు ఫోర్డ్ ముసిముసి నవ్వులు నవ్వుతూ "ఏమీ లేదండీ నా కార్ల తయారీలో పాటించిన సూత్రమే! ఒకేఒక్క నమూనాకు కట్టుబడి ఉండిపోవడం" అన్నాడు.

-శ్రేష్ఠ శ్రీరామ్

